# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 49 | వరంగల్ | శనివారం, 01 నవంబర్ 2025 | పేజీలు : 03







## 'మొంథా' తుపాను నష్టంపై

# సీఎం సమీక్ష

- శాఖలు సమన్వయంతో సమగ్ర నివేదిక సమర్పించాలి
- కేంద్రం సహాయం పై అలసత్వం వద్దని సూచన

పాలకుర్తి వాణి, హనుమకొండ : ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రత్యేక ప్రభావిత జిల్లాల కలెక్టర్ లు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లతో కలసి రాష్ట్రస్థాయి అధికారులు, 12 జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షించారు.

### సమీక్షలో ముఖ్యమంత్రి చెప్పిన కీలక అంశాలు.

క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయండి. ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోండి. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోండి. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వండి. తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలి. నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ. 5 లక్షలు పరిహారం సిద్ధంగా ఉంది, ఇందుకు సంబధించి వివరాలు సేకరించండి. ఇండ్లు మునిగిన వారికి



ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సమీక్షలో తెలిపారు.



# రక్తదానం ఒక గొప్ప సేవ

## ■ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, అలా చేయడం వల్ల దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జనగామలోని నెహ్రూ పార్క్ సమీపంలో కామక్షి ఫంక్షన్ హాల్ లో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సమాజంలో రక్తదానం అత్యంత మహత్తర సేవ అని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను చిరస్మరణీయంగా నిలుపుకోవాలన్నారు. డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్ ప్రజా సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సైగా చార్జి తీసుకున్న కొన్ని గంటలకే ముందుగా రోడ్లపై ఉన్న గుంతలను గమనించారు. వెంటనే ఆయా గుంతల పూడ్చివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం ట్రాక్టర్లలో మొరం తెప్పించి యంత్రాల సహాయంతో గుంతలను పూడిపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు పదుల సంఖ్యలలో ప్రధాన రహదారిపై గుంతలను మట్టితో చదును చేయించారు. దీంతో ఆయా మార్గంలో రాకపోకలు సజావుగా సాగుతున్నాయని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ఎస్సై చేసిన పనికి వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.








# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి డోర్ టు డోర్ ప్రచారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగం అందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి బోరాబండ డివిజన్ పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ, స్థానికులతో మాట్లాడారు. ప్రజలు విస్తృతంగా స్పందించగ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని శాసన సభ్యురాలు పిలుపునిచ్చారు.

## నవ దంపతులకు ఝాన్సీరెడ్డి ఆశీర్వాదం

**పాలకుర్తి వాణి, పాల కుర్తి :** పాలకుర్తి పట్టణంలోని బృందావనం గార్డెన్ లో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అన్న కూతురు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ అన్న కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని దంపతులకు కానుక అందజేశారు. కుమార స్వామి, బైరు భార్గవ్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## సురేష్ నాయక్ కుటుంబానికి భరోసా



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పెద్దా తండా(B) గ్రామానికి చెందిన యువజన నాయకుడు బానోత్ సురేష్ నాయక్ గత కొన్ని రోజులు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా.. విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు జనగామ జిల్లా BRS పార్టీ యువజన నాయకులు బానోత్ మహేందర్ నాయక్. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో లకావత్ వెంకట్ నాయక్, లకావత్ సురేష్ నాయక్, మండల యువజన నాయకులు లకావత్ అంజన్న, నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** ఇటీవల కురిసిన వర్షం వల్ల నష్టపోయిన పంటలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇప్పగూడెం సముద్రాల అక్కపెల్లిగూడెం, తదితర గ్రామాలలో పంటలను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమారస్వామి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయాన అకాల వర్షాలు, మెంతా తుఫాను వలన వరి, పత్తి, మొక్కజొన్న పంటలు భారీగా నష్టపోయాయని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలి అని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్,ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మంద మొగిలి, పిట్టల శ్రీను, ఇప్పగూడెం రైతులు బోయిని కుమార్, కుంట రాజు, తోడెన్గల మల్లయ్య, ఉప్పలయ్య, అక్కపెల్లి గూడెం రైతులు మెడిద కుమార్, కూస బుచ్చయ్య, అశోక్ యార భోపాల్, వెంకటేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కార్తీక మాస ఉత్సవాల పోస్టర్ ఎమ్మెల్యే ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 05 న బుధవారం నిర్వహించే కార్తీక పౌర్ణమి, గిరిప్రదక్షిణ, లక్ష దీపోత్సవం అఖండ జ్యోతి దర్శనం కార్తీక మాస ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే యశస్వి రెడ్డి శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ,ఆలయ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి ఝాన్సీ రెడ్డి స్వాగతం

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. హన్మకొండలోని హార్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు హెలిప్యాడ్ వద్ద సీఎంతో పాటు మంత్రులను ఝాన్సీ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు.. అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు.





# వ్యవసాయ ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ

**పాలకుర్తి వాణి, కొడకండ్ల:** కొడకండ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ ధాన్యం కొనుగోలు కేంద్రం సహా వివిధ గ్రామాలలో పంట ముంపు ప్రాంతాలను కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ల బృందం శుక్రవారం పర్యవేక్షించింది.డైరెక్టర్లు వలబోజు రమేష్, నారెడ్డి వెంకట్ రెడ్డి, దేశగాని నాగరాజు, బానోత్ యాకుబ్, తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ధాన్యం పట్టే యంత్రాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులతో చర్చించి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు., ప్రతి కళ్లం కుప్పను పరిశీలించి, తడిసిన ధాన్యం విక్రయం లో ఇబ్బంది కలగకుండా అధికారులతో చర్చించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన పరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ పర్యటనలో డైరెక్టర్ల బృందం లో పాలకుర్తి దేవస్థాన ధర్మకర్త ఐతరాజు రాజు పాల్గొన్నారు.



# ఎంపీడీవోతో బారాస నేతల భేటీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగామ జిల్లా పాలకుర్తి మండల నూతన ఎంపీడీవోగా పదవి బాధ్యతలు స్వీకరించిన వేదవతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్. విధులకు అంకితభావంతో నిర్వహించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఎంపీడీవోను శాలువాతో సత్కరించారు.



# శ్రీనివాసరావుకు చిరు సత్కారం

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కలవల శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించారు. గత 36 సంవత్సరాలుగా పౌర సంబంధాల శాఖ లో వివిధ హోదాల్లో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందారని పలువురు జర్నలిస్టులు ఆయన సేవలను కొనియాడారు. ఇకపై శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని వారు కోరారు. శ్రీనివాసరావుకు చిరు కానుకతో సత్కరించారు. ఆనంద్, శ్రీకాంత్ రెడ్డి, పరశురాములు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తేట్టేకుంట కట్ట మరమత్తు పనులు చేపట్టాలి

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్పూర్ :** తేట్టకుంట కట్ట మరమత్తు పనులు చేపట్టాలని స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. గతంలో కట్టను ధ్వంసం చేసిన వారి పైన చర్యలు తీసుకోకుండా వదిలేయడం వల్ల రైతులకి తీవ్ర నష్టం జరిగింది, ఇది అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం అని వాపోయారు. వెంటనే కట్టకు మరమత్తులు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నౌండ్ల గట్టుమల్లు బొంకూరి బిక్షపతి,మంద మహేందర్, బొంకూరి మహేష్, బొంకూరి మదర్, మాచర్ల రమేష్, గద్దల గట్టుమల్లు, సింగపురం మోష బైరపాక శ్రీనివాస్ బొంకురి వెంకటయ్య, బొంకూరు శ్రీనివాస్, చాగంటి సుమన్, మంతపురం మహేష్, బొంకూరు లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341